**139వ అధ్యాయం**

# ١٣٩ - بابُ استِحبابِ السَّلامِ إذا قامَ مِنَ المَجلِسِ وَفارَقَ جُلَسَاءَهُ أوْ جَليسَهُ

# సమావేశం నుంచి లేదా తనతోపాటు కూర్చొని ఉన్నవారి దగ్గర్నుంచి లేచి వెళ్ళేటప్పుడు వారికి సలాం చేసి వెళ్ళాలి

٨٦٩ - عن أبي هُرَيْرَةَ رضي الله عنه قال: قال رسولُ اللهِ ﷺ: «إذا انتهى أَحَدُكُم إلى المَجْلِسِ فَلْيُسَلِّم، فإذا أَرادَ أنْ يقُومَ فَلْيُسَلِّمْ، فَلَيْسَتِ الأولى بِأَحَقَّ مِنَ الآخِرَةِ» رواه أبو داود والترمذي وقال: حديث حسن.

869. హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : మీరు సమావేశంలోకి అడుగుపెట్టగానే అక్కడున్న వారికి సలాం చేయాలి. తిరిగి అక్కణ్ణుంచి లేచి వెళ్ళిపోయేటప్పుడు కూడా సలాం చేయాలి. ఎందుకంటే తొలి సలాం తుది సలాం కన్నా గొప్పదేమీ కాదు. (అబూ దావూద్, తిర్మిజీ - హసన్)

*(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం, సుననె తిర్మిజీలోని ఇస్తీజాన్ అధ్యాయాలు)*